ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
కాలమ్ (సెం.మీ. 12 వరుసలు) సెం.మీ. రు. 6/-
కంట్రాక్టు (సెం.మీ. 12 వరుసలు) " రు. 4/-
ప్రాస్పెక్టస్ & యాక్షన్ టేబుల్స్, వర్క్స్ టెండర్, టెండర్ నోటీసులకు " రు. 3/-
ఫైర్ సేల్ " రు. 7/-
కాలమ్ పానల్ రు. 40/-
కంట్రాక్టు (26 పానల్స్ × 12 వరుసలు) రు. పానల్ 30/-
ఐ. ఇ. ఎస్. ఎస్.-ఎస్ కార్డు 20%
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్.

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

Grams: "BHOOMI"
Phone Editorial—73042
Office: Three Lines—72126

ఉదయం★

ఎడిటర్: గోరా శాస్త్రి

సింప్లెక్స్ ఉలెన్ బ్లాంకెట్లు
* నమూనా * నాణ్యత * కరవు
హోల్‌సేల్ రేట్లకు లభించును
పెద్ద పెద్ద స్థలములో ఖరీదు చేయగలవారు
మాత్రము సంప్రతింపండి!
అమ్మకపుదారులు:
సురేష్ టెక్స్‌టైల్స్
4-1-889/21, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500001
ఫోన్: 51288

సంపుటి: 17 సంచిక 286 * సికింద్రాబాద్ 20-7-1977 బుధవారం * 6 పేజీలు 30 పైసలు

అస్సాంలో గ్రామీణ ఇయిబర్‌కు ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి సోమవారంనాడు ప్రారంభోత్సవం చేశారు. పక్కన అర్యాంగం వహించిన రాష్ట్ర గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీకి సినీనటి శ్రీమతి జమునా సినీనటుడు అక్కినేని నాగేశ్వరరావు పరిచయం చేస్తున్న దృశ్యం.

చరణ్‌సింగ్‌పై హక్కుల తీర్మానం: లోక్‌సభలో గందరగోళం

న్యూఢిల్లీ, జూలై 19 (సమాచార్)

జైలులో ఉన్న ప్రతిపక్ష నాయకులను మానవ హక్కులని అత్యవసర పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం దోపిడీకి గురి చేయడం ద్వారా హోమ్‌శాఖ మంత్రి శ్రీ చరణ్‌సింగ్ సభా హక్కులను భంగం చేశారని. అందువల్ల ఆయన క్షమాపణ చెప్పుకోవాలని కోరుతూ ఆయనకు వ్యతిరేకంగా సభా హక్కుల తీర్మానం ప్రతిపాదించడానికి కాంగ్రెస్ సభ్యులు నేడు లోక్‌సభలో చేసిన యత్నం విఫలమైంది.

దీనివల్ల సభలో 90 నిముషాలపాటు గందరగోళ పరిస్థితి నెలకొనింది. దానిపై చర్చ జరుగుతుండగా, డిప్యూటీ స్పీకర్ శ్రీ గోడే మురహరిలేవి శ్రీ చరణ్‌సింగ్ ప్రకటనలో సభా హక్కుల భంగం జరగలేదని స్పష్టం చేశారు.

అయితే, హోమ్‌మంత్రి తన ప్రకటనపై మరోసారి వివరణ ఇవ్వవచ్చునని వివరణ ఇవ్వడంలో ఆ సమస్య పరిష్కారమై పోయినట్లేనని ఆయన చెప్పారు. శ్రీ చరణ్ సింగ్ వివరణ ఇవ్వబోతుండగా, కాంగ్రెస్ సభ్యులు లేచి. సభా హక్కుల సమస్య పరిష్కరించే పద్ధతిలోనే ఈ విషయాన్ని కూడా పరిష్కరించాలని పట్టుబడుతూ తీవ్రమైన విరసను వ్యక్తం చేశారు.

ప్రతిపక్ష సభ్యుల వైఖరి మారనందున, తాను తన ప్రకటనపై వివరణ ఇవ్వదలుచుకో లేదని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

అనంగా మరొక లక్ష బాలబాలికలకు

ఈ సంవత్సరంనుండి ప్రాథమిక విద్యా సౌకర్య విస్తరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19

అనుసుండి పదకొండు సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మరి లక్షా ఇరవై ఐదువేల మంది బాలబాలికలకు ఈ యేడాది ప్రాథమిక పాఠశాలలలో ప్రవేశం లభిస్తుందని విద్యా మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడు విధానసభలో తెలియజేశారు.

విడుదల ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకూ చదివే పిల్లలను 90 వేల మందిని అదనంగా చేర్చుకున్నట్టు శ్రీ కృష్ణారావు తెలిపారు. ప్రాథమిక విద్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ విశేషమైన ప్రాధాన్యతను చూపుతూనే ఉన్నదని ఆయన చెప్పారు.

తన మంత్రిత్వశాఖకు చెందిన ఎస్టిమేట్లను శ్రీ కృష్ణారావు సభకు సమర్పిస్తూ పైవిషయాలను వెల్లడించారు.

గతఏడాది ప్రాథమిక పాఠశాలలలో అదనుండి పదకొండు సంవత్సరాలవయస్సు వయస్సుకుచెందిన విద్యార్థులు 84 శాతం విద్యార్థినులు 61 శాతం పెరిగినట్టు ఆయన తెలియజేశారు.

విడుదల 11 నుండి 14 సంవత్సరాల వయస్సుగల 50 వేలమంది పిల్లలను అక్షరాలు, ఏడు తరగతులలో చేర్చుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ ఏడాది అదనంగా 75 వేల మంది పిల్లలను పాఠశాలలలో చేర్చుకోవడానికి ఉద్దేశించడం జరిగిందని, తత్ఫలితంగా విద్యార్థుల ప్రవేశం విషయంలో 45 శాతం, విద్యార్థినుల విషయంలో 26 శాతం పెరగాలనీని భావిస్తున్నట్టు మంత్రి తెలియజేశారు.

ఐదవ పంచవర్ష ప్రణాళికాకాలానికి విద్యార్థులలో వందశాతాన్ని, విద్యార్థినులలో 80శాతాన్ని మొత్తంమీద 90శాతాన్ని పాఠశాలలలో చేర్చుకోవాలని మొదట సంకల్పించడం జరిగిందని, అయితే ఈ లక్ష్యాన్ని సాధించుకోవడం సాధ్యపడకపోవచ్చునని శ్రీ కృష్ణారావు తెలియజేశారు.

ఐదవప్రణాళికాకాలంలో ప్రవేశాల విషయంలో తలపెట్టిన లక్ష్యాన్ని ప్రభుత్వం సవరించవలసినట్టు. 6-11 సంవత్సరాలమధ్య వయస్సు కలిగిన వారిలో 87 పాయింటు నిశాతం విద్యార్థులను, 65శాతం విద్యార్థినులను చేర్చుకోవాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు ఆయన చెప్పారు.

పాఠశాలలో పిల్లలను చేర్చుకునే విషయమై ఎన్ని ప్రోత్సాహక పథకాలను సమకూర్చినప్పటికీ, ప్రజల ఆర్థికపరిస్థితి కారణంగా వారు తమ పిల్లలను బడికి పంపలేకపోతున్నారని. అందువల్ల అదనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయామని మంత్రి చెప్పారు.

పాఠశాలలు లేని ప్రాంతాలు

అదనుండి 11 సంవత్సరాల వరకు వయస్సుగల విద్యార్థులను మొదటి సారి శాతం చేర్చుకోక పోవడానికి ప్రధాన కారణం అనేక ప్రాంతాలలో ఇప్పటికీ ప్రాథమిక పాఠశాలలులేక పోవడమేనని ఆయన అన్నారు.

జిల్లా విద్యా శాఖాధికారులు జరిపిన సర్వే ప్రకారం 2,440 చోట్ల ప్రాథమిక విద్యాసౌకర్యాలు కలుగజేయడంకోసం పంపిన ప్రాథమిక పథకాలు ప్రభుత్వం ఆమోదించినట్టు ఆయన చెప్పారు.

1976-77లో 981 పాఠశాలలు మంజూరు (మిగతా 4వ పేజీ 5వ కాలంలో)

● బొమ్మలాట

"మనోయిలాంటి వాళ్లకి మంత్రిపదవి నివ్వనివుంటే బాగుండేదేమో"
"మంత్రి అవడానికి యిదేనండి మంచి మార్గం"

'కిస్సాకుర్సీకా' కేసు రికార్డు చూడనివ్వాలని సంజయ్ దరఖాస్తు

న్యూఢిల్లీ, జూలై 19 (సమాచార్)

'కిస్సాకుర్సీకా' అనే హిందీ చిత్రాన్ని ధ్వంసం చేసినట్లు తనపై ఆరోపణలున్నందున కేసులో నేరారోపణ పత్రంతోసహా కోర్టు రికార్డులను చూడడానికి అనుమతింపవలసిందిగా కోరుతూ శ్రీ సంజయ్‌గాంధీ తరఫున న్యూఢిల్లీ నగర ప్రధాన న్యాయమూర్తి కోర్టులో నేడు ఒక దరఖాస్తు వాయించబడింది.

ఆ దరఖాస్తును సంబంధించి సి. బి. ఐ కేసు నోటీసు ఇవ్వవలసిందిగా ప్రధాన న్యాయమూర్తి శ్రీ మొహమ్మద్ షఫీఉద్ ఆదేశించారు.

రాష్ట్రంలో కలరాసోకి 12 మంది మృతి

హైదరాబాద్, జూలై 19

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో గత నెల మొదటి పది రోజులలోను కలరాసోకి 12 మంది చనిపోయారు.

అనంతపురం జిల్లాలో 16మందికి కలరా సోకగా అందుగురు మృతిచెందారని, చిత్తూరు జిల్లాలో 8 మందికి ఒకరు, మహబూబ్‌నగర్ జిల్లాలో 24 మందికి నలుగురు [illegible] చనిపోయినట్టు వైద్య, ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

కడప జిల్లాలో రొమ్ముకి మందికి, కృష్ణా జిల్లాలో ఒకరికి, నిజామాబాద్ జిల్లాలో 28 మందికి, వరంగల్ జిల్లాలో రొమ్ముకి మందికి కలరా సోకినట్లుగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

18 నుండి సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, జూలై 19

సంప్రదింపుల ద్వారా తమ కోర్కెల సాధనకు, రాష్ట్రసహకార కేంద్రబ్యాంకుల సిబ్బంది వచ్చేనెల 18వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయనున్నారు.

అదేశిక సూత్రాలు ఆధారంగా

గుత్త సంస్థలపై అదుపునకు జనతా ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 19 (సమాచార్)

[illegible] కేంద్రమంత్రి కాకుండా విలేరులవద్దనే [illegible] కాబ్యాగంగలో ఆదేశిక సూత్రాలను అమలుపరచాలని జనతా ప్రభుత్వం నిర్ణయించినట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ లోక్‌సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

గుత్త సంస్థలను అక్రమ వ్యాపార పద్ధతులను అదుపులో పెట్టడానికి ఉద్దేశించిన చట్టం అమలుపై పరిశీలన జరిపి అవసరమైన సవరణలు సూచించేనిమిత్తం సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ప్రస్తుతం లోక్‌సభ సభ్యుడు శ్రీ కె. ఎస్. హెగ్డే అధ్యక్షతన ఒక ఉన్నతాధికార కమిటీని గత నెల విడుమించినట్లు ఆయన తెలియజేశారు.

కంపెనీల చట్టం అమలు తీరుపైకూడా ఈ కమిటీ పరిశీలన జరుపుతుంది.

ఆర్థిక మంత్రి శ్రీ పటేల్ పెట్టుబడి రాయల కొమ్ము కాస్తుండగా, పరిశ్రమల మంత్రి పేదలపక్షం వహిస్తున్నారని జనతా ప్రభుత్వం ఇక ఈ ఆదేశిక సూత్రాలను అమలు పరుస్తుంది అర్థంకావడం లేదని ఒక కాంగ్రెస్ సభ్యుడు సందేహం వెలిబుచ్చగా అందుగురించి సభలో కొంత వివాదం చెలరేగింది.

శ్రీ శాంతి భూషణ్ సమాధానమిస్తూ జనతా ప్రభుత్వం రాజ్యాంగంలోని ఈ ఆదేశికసూత్రాలను అమలుపరచాలనే కృతనిశ్చయంతో ఉన్నదని గుత్తసంస్థలచేతుల్లో ఆర్థికాధికారాలు కేంద్రీకృతం కాకుండా నిరోధించడానికి తగిన విధానాలను జనతా ప్రభుత్వం రూపొందిస్తుందని స్పష్టం

విద్యుద్ఘాతం వల్ల 12 ఏళ్ల బాలుని మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19

సికింద్రాబాద్ శివాజీ నగర్‌లో గల రామకృష్ణపురం సమీపాన నేటి ఉదయం ఒక పన్నెండేళ్ల బాలుడు విద్యుద్ఘాతం వల్ల అక్కడి కక్కడే మరణించాడు.

ఈ అమ్మాయి పేరు కె. రవి, మహబూబ్ కాలేజ్‌లో విద్యనభ్యసిస్తున్న తన అన్నతో కలసి చదువుతున్నాడు. సికింద్రాబాద్ ఖాళీలో గల తన ఇంటివద్ద నేటి ఉదయం స్నేహితులతో రామకృష్ణ మఠం సమీపాన గల ఒక చోట ఏదో ఆడుకోవడం ప్రారంభించాడు. హఠాత్తుగా విద్యుత్ ప్రవహిస్తుండడం వల్ల అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చుట్టు ప్రక్కల జనం వచ్చి ఆ పిల్లవాని కేకలు విని పరుగున వచ్చారు. అప్పటికే పరిణామం మించిపోయింది. [illegible] సంఘటన జరిగి నిన్నటికే విద్యుత్ శాఖ సిబ్బంది ఏవో మరమ్మత్తులు చేసారు. అక్కడి వారు కొందరు వివరించారు.

ఈ సమాచారం అందగానే మహబూబ్ నగర్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. బాలకృష్ణారెడ్డి ప్రమాద స్థలానికి వెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు.

ఇప్పటికే కాంగ్రెస్ సభ్యులు లేవనెత్తిన అంశాలను విపక్షాలు చేశారు. "ఎవిడెన్సు ఇవ్వడానికి ఉన్నట్టుగా తీర్మానాలు అమలుగుతున్నందువల్ల అయినకు తాయిలు చెప్పాలనుకున్నారు" శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార కమిటీ ఈచట్టంలోని లోపాలను కనుగొని "అమెరికాలోని ధర్మాదాయ సంస్థల కార్యకలాపాలలో అక్రమాల నివారణ చట్టం" మాదిరి తీవ్రచట్టాన్ని సవరించడానికి తగిన సూచనలు ఇస్తుందా అని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సయ్యద్ మహమ్మద్ అడిగారు.

గుత్త సంస్థలను అదుపుచేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

టెంగ్‌రు పూర్వపు పదవులన్నీ తిరిగి చేజిక్కిన సూచన

పెకింగ్, జూలై 19 (ఎపిపి.)

చైనా మాజీ ఉపప్రధాని టెంగ్ సియావో-పింగ్‌కు ఆయన లోగడ నిర్వహించిన పదవీ బాధ్యతలు అన్నింటిని పార్టీ కేంద్ర కమిటీ తిరిగి అప్పగించినట్లు నేడు పెకింగ్ గోడలపై కనిపించిన వివరాలు వెల్లడిస్తున్నాయి.

టెంగ్‌ను ఉపప్రధాని పదవి నుండి విడుదల ఏప్రిల్‌లో బర్తరఫ్ చేసారు.

ఆయన పునర్నియామకాన్ని స్వాగతించి బలపరచవలసిందిగా ప్రజలను కోరుతూ, పెకింగ్ ఉత్తర భాగంలో గల విదేశ ఆర్థిక సంబంధాల మంత్రిత్వ శాఖ కార్యాలయం నేడుపాన వివరాలు కనిపించాయి. వివరాల ప్రకారం, ఆ మంత్రిత్వశాఖకు చెందిన టెంగు విధానాల చేతుతో సంతకాలు చేసి నేటి తేదీ వేసి ఉంది.

రాష్ట్రపతిగా నీలం ఎన్నికయినట్టు లాంఛనంగా రేపు ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 19 (సమాచార్)

డాక్టర్ నీలం సంజీవరెడ్డి నూతనరాష్ట్రపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు గురువారంనాడు లాంఛనంగా ప్రకటిస్తారు.

రాష్ట్రపతి పదవికి మొత్తం 26 మంది నామినేషన్లు దాఖలు చేసారు. వీటిలో నాలుగు శ్రీ సంజీవరెడ్డి తరఫున దాఖలయ్యాయి. మిగిలినవాటిలో 21 నామినేషన్లు నిబంధనల ప్రకారంలేవని తిరస్కరించడం జరిగింది.

ఒక్క సంజీవరెడ్డి నామినేషన్ మాత్రం సక్రమంగా ఉన్నట్టు నేడు నామినేషన్ల పరిశీలన అనంతరం రిటర్నింగ్ అధికారి శ్రీ అవతార్‌సింగ్‌పి చెప్పారు.

నామినేషన్ల ఉపసంహరణకు గడువు 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటలతో పూర్తవుతుంది. ఆ తర్వాత శ్రీ సంజీవ రెడ్డి ఎన్నికయినట్టు లాంఛనంగా ప్రకటిస్తారు.

1974 వ సంవత్సరపు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నిక చట్టం మేరకు ఈ పదవులకు పోటీచేసే అభ్యర్థులను కనీసం పది మంది పార్లమెంటు సభ్యులుగానీ శాసన సభ్యులుగానీ ప్రతిపాదించి, మరో పది మంది బలపరచాల్సి ఉంటుంది. దానితో పాటు అభ్యర్థి 2,500 రూపాయలు ధరావతును కూడా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే ఈసారి రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన 26 మంది అభ్యర్థులలో ఇరవై మంది ఈరకరావతు సొమ్ము చెల్లించలేదు.

దర్యాప్తుకమిషన్ ఏర్పాటు ఆలస్యం కర్నాటక దరఖాస్తు కోర్టులో తోసివేత

న్యూఢిల్లీ, జూలై 19 (సమాచార్)

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్‌పైన, ఆయన మంత్రి వర్గ సహచరులు కొందరిపైన వచ్చిన అవినీతి ఆరోపణల దర్యాప్తునకు గ్రోవర్ కమిషన్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటన అమలును రాకుండా నిలుపుదల చేయాలని కోరుతూ కర్నాటక ప్రభుత్వం పెట్టుకొన్న దరఖాస్తును సుప్రీంకోర్టు నేడు కొట్టివేసింది.

అయితే కేంద్ర ప్రభుత్వంపై కర్నాటక ప్రభుత్వం వేసిన దావా విచారణ త్వరగా జరిపించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది శ్రీ లాలీ పోరాంజీ విన్నవించిన అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ నిర్ణయాన్ని ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎం. హిదాయతుల్లా, న్యాయమూర్తులు శ్రీ పి.ఎన్. భగవతి శ్రీ జస్వంత్ సింగ్ ఉన్నారు. దావాను విచారించే రాజ్యాంగ పీఠాన్ని ఏర్పరచు న్యాయమూర్తులలో నియమించ వలసి ఉంది.

దర్యాప్తు కమిషన్లు చట్టంలోని మౌలిక సెక్షన్ క్రింద కేంద్ర ప్రభుత్వం గ్రోవర్ కమిషన్‌ను నియమించడానికి అయిదు రోజుల ముందే కర్నాటక ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ మీర్ జఫ్రుల్ హాసన్‌పై అభ్యర్థనను అదే సెక్షన్ క్రింద ఒక కమిషన్‌ను స్వయంగా నియమించింది.

విపరీతఅధికారాలులేకుండానే ప్రజాస్వామ్య పాలనసాధ్యం

న్యూఢిల్లీ, జూలై 19 (సమాచార్)

రాజ్యాంగంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించే విలక్షణ ఉపబంధం అవసరమనే అభిప్రాయాన్ని హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ నేడు పునరుద్ఘాటించారు.

అలాగే జాతీయ ఏర్పాటు చేసిన వివిధ రకాల గోష్ఠిలో నేటి రాత్రి మాట్లాడుతూ ఆయన స్పష్టంగా అన్నారు. ఒకవేళ అత్యవసర పరిస్థితి ప్రకటించడం అంతగా అవసరమనుకుంటే బ్రిటన్‌లో మాదిరిగా విదేశాలలో యుద్ధం వచ్చినపుడు మాత్రమే దానిని ప్రకటించే అవకాశం ఉండాలని శ్రీ చరణ్‌సింగ్ అభిప్రాయపడ్డారు. అది కూడా పూర్తియుద్ధం వచ్చినపుడైతేనే, సరిహద్దు సంఘర్షణలు తలెత్తినపుడు ప్రకటించవలసిన అవసరం లేదని మాకు, మాసలలోగా దానివిషయమేయాలని ఆయన పేర్కొన్నారు.

జపాన్, జర్మనీ, ఫ్రాంసువంటి దేశాలలోనేకాక, సమాజవాదదేశాలలో తలెత్తుతున్న ఇబ్బందులు ఇజ్రాయిల్‌వంటి దేశాలలోకూడా అత్యవసర పరిస్థితి అధికారాలు లేకుండా సాధారణ పరిపాలన సాగుతుండగా మన మెందుకు అలా సాగించలేమని హోంమంత్రి ప్రశ్నించారు. ఆ నిర్వహణ సామర్థ్యం యావత్తు దేశం ఎన్నుకోనే రాజకీయ నాయకత్వంపైన ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలని చెప్పుకునే ప్రభుత్వాలు తాము చెప్పేది. చేయక పోవడంవల్ల, ముఖ్యంగా ఘాసంస్కరణలను గురించిన వాగ్దానాలను అమలుచేయక పోవడంవల్లనే దేశంలో సమస్యలు నిష్టు ఉద్యమం ఆవిర్భవించిందని శ్రీ చరణ్ అన్నారు. సాగు చేసుకునేవారికి భూమిపై శాశ్వత హక్కు ఇవ్వక పోవడం మూలంగానే సమస్యలు తలెత్తుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రంలోను, రాష్ట్రంలోను పూర్వమున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయితే తమ వాగ్దానాలను అమలు చేసి ఉన్నట్లయితే దేశంలో సమస్యలుండేవి. పనే తీవ్రవాదంగానీ తీవ్రత ఉండేవికావని ఆయన అన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సర్వీస్ భాయపరిచే విషయమై పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎంపిక చేయని తాత్కాలిక సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు అందరి సర్వీసులు క్రమం చేయాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు విధాన సభలో చెప్పారు.

1974వ సంవత్సరం ప్రారంభం ఇచ్చిన నోటీసుకు సమాధానంగా ఒక ప్రకటన చేస్తూ తాత్కాలికంగా సర్వీసులు క్రమం చేయగల సమస్య హామీ ఏమీ ఇవ్వలేదని శ్రీ రాజమల్లు అన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాలకు పబ్లిక్ కమిషన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ కాలేదని కూడా ఆయన తెలిపారు.

ఇప్పుడైన ఒక అధికారి ఎంపికైతే హౌస్‌సర్జన్ గడువు ముగియక ముందే ఎంపిక చేసారని శ్రీ పి. శ్రీరాములు (జనతా) అరోపించగా, ఆ మాట సమంజసమే తగిన చర్య తీసుకొనగలమని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోపచ్చేరెండు రోజుల్లో వర్షాలు బాగా కురిసే అవకాశం

హైదరాబాద్, జూలై 19 (సమాచార్)

రాష్ట్రంలో ఉరుపు పరిస్థితి క్రమంగా పెరుగుచున్నట్లు ఇక్కడి వాతావరణ పరిశోధనా కేంద్రంవారు తెలియజేసారు. వచ్చే రెండుమూడు రోజులలో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలుకురిసే అవకాశం ఉంది.

కోస్తా ఆంధ్ర రాయలసీమలలో కొన్ని చోట్ల, హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్లగొండజిల్లాలలో వచ్చే రెండురోజులలో వారీవర్షాలు కురవవచ్చు.

రాజమండ్రి జైలు వార్డెన్లపై నక్సలైట్ ఖైదీలదాడి

హైదరాబాద్, జూలై 19 (సమాచార్)

రాజమండ్రి సెంట్రల్ జైలులోని నక్సలైట్ ఖైదీలు ఈ నెల తొమ్మిదవ తేదీన ఎనిమిది మంది వార్డెన్లపై దాడి జరిపి వారిని గాయపరచారని, ఇద్దరు ఖైదీలు చీకట్లో దాగి ఉండి తప్పించుకు పోవడానికి విఫలయత్నం చేసారని పోలీసులు నేడిక్కడ ఒక్క పత్రికా ప్రకటనలో తెలియజేసారు.

దాడు మజందార్ వర్గానికి చెందిన కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు లెనినిస్టు)కు చెందిన 11 మంది నక్సలైట్ ఖైదీలు అవసరు సౌకర్యాలను కోరుతూ ఆరోజు సాయంత్రం ఏడు గంటలకు ఎప్పటిలాగే తమ గదులలోకి వెళ్లకుండా బయటనే ఉండి [illegible] ఎదురుగా ప్రధానాలపై ఒక పదులకొన్నారు. ఆ పదిలో, గుర్తు తెలియని ఒక వ్యక్తి [illegible] సంస్థల ప్రకారం, దారితీయడానికి సంస్థకు చెందిన 'లక్ష్మి' అనే పేరుగల సరుకుల నౌక ఆ దిశగా ప్రయాణించి వారిని కాపాడింది. అలాగే జూలై రెండవ తేదీ. అప్పటికి వారు హాంగ్‌కాంగ్‌కు 600 కిలోమీటర్లు, సైగాన్‌కు 800 కిలోమీటర్ల దూరంలో ఉన్నారు.

వారిలో ఒకరుండు పూనాకు చెందిన 28 సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యార్థి ఒకడు మిగతావారు, తాము సమస్యాత్మంలో తండ్రిఅయినా లేకుండా కమ్యూనిస్టుల ఉద్యమంలో ప్రజలకుతున్నామని, అందువల్లనే ఇట్లా బయలు దేరామని అన్నారు.

కెప్టెన్ ఎ. వి. యు. జాన్ నాయక్ నేతృత్వంలో నౌక, మద్రాసు నుండి బయలుదేరి కొబ్బరేపుకు ఇవ్వవలసిన సరుకులను చేరవేస్తుంది.

ఇక్కడికి చేరిన విద్యార్థులకు నాదిపోర్టులు లేనందున ఏమి చేయాలన్న విషయమై పలువ వ్యవహారాల అధికారులు విచారిస్తున్నారు.

నడి సముద్రాన చిక్కిన 91 మందిని కాపాడిన భారతీయ నౌక

మద్రాసు, జూలై 19 (సమాచార్)

"స్వేచ్ఛా స్వాతంత్ర్యాల" కోసం దేశం నుండి పారిపోయి మరణపడవలో బయలుదేరిన 91 మంది వియత్నాంయులు, నడి సముద్రంలో నడవ చిక్కి అయిదు రోజులపాటు తీవ్ర ఆహారం లేని స్థితిలో ఇక సముద్రం పాలయే ప్రమాదంలో ఉండగా భారత దేశానికి చెందిన సరకుల నౌక ఒకటి వారిని కాపాడి నిన్న ఇక్కడకు తీసుకొని వచ్చింది.

సైగాన్ తీరానికి 30 కిలోమీటర్ల దూరానగల మరణపడవపైకి మూడు మామూలు పడవలలో చేరుకొన్న ఆ 91 మంది "శాంతి"గా ప్రతిపాదించిన నీలయి ఏ హాంగ్‌కాంగ్, అమెరికా కెనడా, బెల్జియం జర్మనీ, ఫ్రాన్స్‌లో మరొక దేశానికో వెళ్లిపోవాలని అనుకొనారు. కాని వెంటనే ఉపయోగపడుతున్న వియత్నాం నౌకదాన్ని అప్పగించకొనగానికి దుష్ప్రవర్తనలు తలెత్తడంతో వారి వద్దగల ఇంధనం, ఆహారం, తీవ్ర జబ్బులతో బాధపడ్డారు. పులేపుడు పుష్కలంగా ఇవ్వడంవల్ల చెడిపోవడంతో వారికి దారిచెప్పలేకపోయారు.

పాస్‌పోర్టు రద్దు కేసులో మేనకా రిట్‌పై విచారణ ప్రారంభం

న్యూఢిల్లీ, జూలై 19 (సమాచార్)

శ్రీమతి మేనకాగాంధీ పాస్‌పోర్టును రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యను తప్పుపట్టిన ఆమె దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను, అత్యవసర పరిస్థితిలో కారణాలను తెలియజేయకుండా నిరాకరించడం అనేది తగిన ఆధారాలు లేకుండా ఉన్నదని ఆరోపిస్తూ ఆమె దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టులో నేడు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ. ఎన్. సేన్ నేతృత్వంలో ఏర్పడిన ధర్మాసనం విచారణ ప్రారంభించింది.

అత్యవసర పరిస్థితి అమలులోనున్న ఇప్పుడు న్యాయమూర్తులుగా డివిజన్ బెంచిలో న్యాయమూర్తులు శ్రీ ఎ. పి. గుప్త శ్రీ ఎ. ఎన్. సింగ్‌లు ఉన్నారు. మీడియా వ్యవహారాలపై న్యాయమూర్తులు నియమించిన న్యాయమూర్తి శ్రీ డి. పి. మదన్ పర్యవేక్షణ కమిషన్ తరఫున చేయడంలో ఆయన స్థానే శ్రీ ఎ. పి. గుప్త నియమితులయ్యారు.

అలాగే శ్రీమతి మేనకా సంతకాన్నైన లేఖ వారిదేనని, పిటిషన్ పరిధిలో అనగలన్న విషయాన్ని పూర్తిగా నిమిత్తం వ్యవహారాన్ని ప్రధాన న్యాయమూర్తికి వదిలివేస్తున్నానని న్యాయమూర్తి శ్రీ గుప్త చెప్పారు.

ప్రధాన న్యాయమూర్తి ఎదుట ఈ ప్రస్తావన వచ్చే అవకాశం ఉంది.

మారుతీవ్యవహారాలపై అలక్ చంద్ర విచారణ

న్యూఢిల్లీ, జూలై 19 (సమాచార్)

మారుతీ కంపెనీ వ్యవహారాలపై విచారణ జరపడానికి నియమించిన జస్టిస్ వి.ఎస్. మాథుర్ రాజీనామాను పరిశీలించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. న్యాయమూర్తి జస్టిస్ అలక్ చంద్రను నియమించినట్టు నిన్న ఇర్కుడి ఒక అధికారప్రకటనలో వెల్లడించారు.

గంగా జలాలపంపిణీపై 28న ఢాకాలో చర్చలు

న్యూఢిల్లీ, జూలై 19 (సమాచార్)

గంగానదీ జలాల పంపిణీసమస్యపై ఈనెల 28వ తేదీన ఢాకాలో భారతబంగ్లా దేశాల మధ్య అధికార చర్చలు జరుగుతాయని నేడిక్కడ అధికారప్రకటన ఒకటి వెలువడింది.

గ్రామస్థులసహాయంతో సోనాల సర్వేక్షణ

బోధన్, జూలై 19

ఇటీవల బోధన్‌లో జరిగిన అనేక దొంగతనాలకు సంబంధించిన నేరస్థుడు వ్యక్తులను సోనాల గ్రామ పరిధిలో ప్రత్యేక పోలీసు పటాలం శ్రీ సిద్ధార్థ అనుబంధ్ ఖాన్ బోధన్ పట్టణంలో సమీక్ష జరుపుతున్నారు. అపేక్షుగురు వ్యక్తులు, ఇప్పటికీ ఎంతో వస్తువులు బట్టలు మొదలగు దొంగ సొత్తులో సహా మహారాష్ట్ర సరిహద్దు గ్రామంలో జరుపుతున్నారు. పోలీసులు వారిని తమ నిర్బంధంలోకి తీసుకున్నారు. ఈ కేసు పట్టణాలకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ సందర్భంగా జిల్లాపరిధిలో బక్ పట్టాల పథకాన్ని సమర్పించారు.

సేల్ సర్టిఫికేట్ పోయినదని ప్రకటన

హైదరాబాద్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్: రిజిస్టర్డ్ ఆఫీసు: 1-2-412/1 బొగులంగూడ హైదరాబాద

ప్రకటన

మెసర్స్: హైదరాబాద్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ స్టాండింగ్ రిజిస్టర్‌లో నాటాల నెంబర్లు 78757 నుండి 79881 వరకున్న 112వోటాలు. హైదరాబాద్, మల్లేపల్లి లోని ఇంటి నెం. 16-2-674 నివాసిని మురారి ఎస్. పద్మావతి పేరు యిప్పటికి పోయినదని ఇందులకు సంబంధించి బాధ్యతైన సర్టిఫికేట్ ఇవ్వబడినదని కంపెనీ ఒక ప్రకటన పంపియున్నారు.

పైన పేర్కొన్న వారుగాని ఏవిధంగానైనా ఏ విధమైన అభిలాష, లక్ష్యం, హక్కు ఉన్నవారు ఈ ప్రకటన తేదీ నుండి 15 రోజులలోపు హైదరాబాద్, బొగులగూడ 1-2-412/216 నున్నరంగా రిజిస్టర్డ్ కార్యాలయానికి వెంటనే గుర్తుపెట్టి పైన పేర్కొన్న వారికి కంపెనీ సర్టిఫికేట్ యివ్వబడును.

(సం) సెక్రటరీ
స్టాక్ ఎక్స్‌ఛేంజ్ వైస్ చైర్మన్
: 18-7-77

(ఆర్-7113)

ప్రకటన

హైదరాబాదు లోని సిటీ సివిల్ కోర్టు, అడిషనల్, స్మాల్ కాజ్ (తాత్కాలిక) కోర్టులో

ఓ. ఎ. నెం. 4 ఆఫ్ 1977

జి.డి. జోసెఫ్ ... వాది

మరియు

జి.జె. సువర్ణ ... ప్రతివాది

విషయం

1. జి. జె. సువర్ణ, ఫిర్ట్. జి. డి. జోసెఫ్ ప్రజాసేవా సొసైటీ, సికింద్రాబాద్, అన్నపూర్ణ, హైదరాబాద్.
2. దుర్గేష్, తండ్రిపేరు తెలియదు. ... నివాసం : ఇంటి నెం 15-5-990, అపోజిట్ గంజ్, హైదరాబాద్.

భారతీయ పౌరుల చట్టం 10వ సెక్షన్ ప్రకారం నోటీసులు జారీ. పైన పేర్కొన్న వాది మీ కోర్టులో దరిఖాస్తు దాఖలుచేసి వున్నారు. కావున మీరు స్వయంగా కాని లేదా న్యాయవాది ద్వారాగాని 28-7-77 తేదీ ఉదయం 11.00 గంటలకు మీ కోర్టులో హాజరయి అన్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వవలసి యున్నదనీ మరియు మీ ప్రతివాది వాజ్యంలో లిఖిత పూర్వకంగా అందజేయవలెను.

పైన పేర్కొన్నవి తేదీ మీరు కోర్టులో హాజరుకాని పక్షంలో మీ పరోక్షంలో విచారణ జరిపి తీర్పు నివ్వబడును.

ఈ కోర్టు ఉత్తర్వు ప్రకారం

ఎస్. సత్యనారాయణ,
బి.ఎ., ఎల్.ఎల్.బి., న్యాయవాది
(పిటిషనరు కౌన్సిల్)

కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని ఆపివేయలేదని మంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19

ప్రభుత్వం కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని మానివేయలేదని, కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ఇచ్చే ప్రోత్సాహకాలను కూడా నిలిపివేస్తున్నట్టు వస్తున్న వార్తలు సరైనవి కావని నేటి విధాన సభలో వైద్య ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ కె. రాజమల్లు స్పష్టం చేశారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి వేసిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకున్నవారికి ఇద్దరు పిల్లలున్న వారికి వంద రూపాయలు, ముగ్గురు పిల్లలున్నవారికి 50, నలుగురు పిల్లలున్నవారికి 25 రూపాయలు నగదు ప్రోత్సాహం ఇచ్చే బదులు అందరికీ ఒకే మొత్తం ఇచ్చే విషయం పరిశీలించుతామని ప్రస్తుత పద్ధతిలో అసమతి అస్వీకారం ఉన్నదని ఎక్కువమంది పిల్లలున్నవారు రూపా ఇద్దరేపిల్లలున్నట్టు బ్రాయించుకున్న నిర్యాదులు అందాయని మంత్రి చెప్పారు.

కుటుంబ నియంత్రణ గురించి ప్రచారాన్ని తగ్గించరాదని, దానికి ప్రోత్సాహకాలు అవసరమని బలవంతం పనికిరాదని ప్రతిపక్ష నాయకులు శ్రీ అయ్యవారెడ్డి అన్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి. వోట్లు రావని కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని తగ్గించారా అని ఆయన అడిగారు, అటువంటి భయం ఏమీ లేదని కుటుంబ నియంత్రణ ప్రచార ప్రభావం ఉన్నదని బాలామందిస్వర్వందంగావచ్చి శస్త్రచికిత్సలు చేయించుకుంటున్నారని మంత్రి తెలిపారు.

కుటుంబ నియంత్రణ పేర డాక్టర్లు చాలా డబ్బు చేసుకుంటున్నారని శ్రీ ఎ. శ్రీరాములు అనగా నిర్దిష్టమైన కేసులను తమ దృష్టికి తెస్తే పరిశీలిస్తామని మంత్రి అన్నారు.

కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి భూములు ఇస్తామన్నారని చాలా మందికి ఇవ్వలేదని. ఎన్నికలకి ముందు ఈ శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలను ఇస్తుందా అని శ్రీ టంకార్ అడిగారు.

ఎప్పుడో చేయించుకున్నవారికి ఇప్పుడు ఇవ్వడం సాధ్యంకాదని ఈపరికే చాలామందికి భూములు ఇచ్చామని వీలుమబట్టి మిగిలినవారికి భూములు నేర్పాటికి ఏర్పాటులు ఇస్తామని మంత్రి తెలిపారు.

ప్రభుత్వం కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకున్న ఉద్యోగులకు ఆర్థికాన్ని ఇంక్రిమెంట్లు ఇస్తున్నదని ఇంతకుముందు స్థిరప్రయోజనాశస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ఈ ఇంక్రిమెంట్లు లేనందువల్ల వెనుక పడిపోయారని వారికి న్యాయం కలుగ చేయాలని శ్రీవి. శ్రీకృష్ణ అన్నారు.

శ్రీ దామోదరరావు కుటుంబ నియంత్రణ పద్ధతి రక్షాకారులకు సంగీత అకాడమీ ఆర్థిక సహాయం

హైదరాబాద్, జూలై 19

సంగీత, నృత్యనాటక కళలలో విశేష కృషి సాగిస్తున్న ప్రస్తుతం దీనావస్థలోఉన్న ఇరవైఐదు మంది వృద్ధ కళాకారులకు నెలకు యాభై రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని సంగీత నాటక అకాడమీ నిర్ణయించింది. మరి ఇరవైఐదుమంది యాభై సంవత్సరాలకు పైనగల కళాకారులకు, యాభై ఏనిమిది సంవత్సరాలకు పైనగల కళాకారులకు ఈ సహాయం చేసే విషయాన్ని అకాడమీ పరిశీలిస్తున్నది మరి నలుగురు కళాకారులకు సంవత్సరం పాటు ఈ ఆర్థికసహాయం చేయాలనికూడా అకాడమీ పరిశీలిస్తున్నది.

ఈ ఆర్థిక సహాయం కోరేవారు అకాడమీ కార్యాలయంనుండిదరఖాస్తులు తీసుకోవచ్చును.

ఇబ్రాహింపట్నం సమితి టీచర్ల సంఘం ఎన్నికలు

హైదరాబాద్, జూలై 19

ఇబ్రాహింపట్నం సమితి ప్రాథమికోపాధ్యాయుల సంఘానికి జి. పద్మప్ప అధ్యక్షుడుగా, శ్రీ ఎం. బసవరాజు ఉపాధ్యక్షుడుగా, శ్రీ ఎం. సీతారామరావు కార్యదర్శిగా ఎం. జానుదేవు ప్రచారకార్యదర్శిగా, ఎం. శ్రీనివాస ఆర్థికశాఖకార్యదర్శిగా ఎన్నికైనారు. శ్రీ ఎల్. నరహరిరావు అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి.

రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక

జైపూర్, జూలై 19 (సమాచార్)

రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్‌గా జనతా పార్టీ అభ్యర్థి, దుంగర్‌పూర్ మాజీసంస్థానాధీశుడు శ్రీలక్ష్మణ్‌సింగ్ నిన్నఏకగ్రీవంగా ఎన్నికైనారు.

యువత సమస్యల పరిష్కారానికి సమైక్యంగా కృషిచేయాలనిసూచన

కర్నూలు, జూలై 19

కర్నూలు పట్టణ యువజన సంఘ సమస్యలు ఈనెల 17న జిల్లా టీచర్స్ గిల్డు హాల్‌లో జరిగింది.

వివిధ వార్డుల నుండి 150 మంది హాజరయ్యారు. జిల్లా యువజన సంఘ నాయకులు ఎమ్. ఎ. గఫూర్ యువజన సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీయుతులు డాక్టర్ కె. దేవదాస్, మహమ్మదిమోర్, టి. రామడు అధ్యక్షవర్గంగా ఎన్నికై సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు

పట్టణ యువజన సంఘ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి డాక్టర్ కె. దేవదాస్ సదస్సును ప్రారంభిస్తూ నేటి యువతరాన్ని నిరుద్యోగం అధిక ధరలు మొదలైన సమస్యలు పరిష్కరించుకోవడానికి సమైక్యంగా కృషిచేయాలని మరియు ప్రాంతీయతత్వాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

జిల్లా యువజన సంఘం నాయకులు శ్రీ గవార్ ఎస్.ఎస్.ఐ ఎస్టేట్ కమిటీ కార్యదర్శి శ్రీ బాబూరావు, పట్టణ యువజన సంఘ అధ్యక్షుడు కంగ కమిటీ సభ్యులు టి. సుధీర్ రాజు, టి. రామడు, ఎస్ ఎస్.ఐ. నాయుడు టి. రవి, డి వి. గోపాల్ తదితరులు ప్రసంగించారు.

మీసా, డి. ఐ. ఆర్. 42 వ రాజ్యాంగ సవరణచట్టాలను రద్దుచేయాలని, పరిచేసే హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని ప్రతి ఒక్కరికి ఉపాధికల్పించాలని లేదా నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఓటింగ్ వయస్సు 18 సంవత్సరాలకు తగ్గించాలని కార్మిక, అమ్మకపు బంధాలను బ్రద్దలుచేయడానికై పరిశ్రమ కమిషనర్‌ను ప్రభుత్వం వెంటనే నియమించాలని తీర్మానించారు. సెక్స్ అసభ్యకర సాహిత్యాన్ని నిషేధించాలని, పట్టణ మంచినీటి కొరతను కర్నూలు మునిసిపాలిటీ వెంటనే పరిష్కరించుకుని, పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగు పర్చాలని, రేషన్‌షాపుల మంజూరులో చోటుచేసుకున్న అవకతవకలను అరికట్టాలని, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి జనరల్ ఆస్పత్రులలో జరిగిన లంచగొండితనాన్ని వెంటనే నిర్మూలించాలని ఎస్.టి.బి.సి. కాలేజి అధ్యాపకులకు వెంటనే బకాయిలతోసహా జీతాలు చెల్లించి కాలేజీని ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని, తీర్మానాలు చేశారు.

శ్రీయుతులు డా. కె. దేవదాస్ (అధ్యక్షుడు) మహమ్మదిమోర్ (ఉపాధ్యక్షుడు) ఎ. వేణ్వాపతి (కార్యదర్శి) శ్రీ సి అంజయ్య కుమార్ సహాయ కార్యదర్శిగా 20 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

విశ్వసాహితి ఆధ్వర్యంలో తెలుగు నవల పోటీ

హైదరాబాద్, జూలై 19

విశ్వసాహితి ఆధ్వర్యాన తెలుగు నవల పోటీని నిర్వహిస్తున్నారు. నవలలను బట్టి 500, 200, 100 రూపాయల చొప్పున బహుమతులు ఇస్తారని. రచయితలు తమ రచనలను స్వంత చిరునామాల కవరుతో అక్టోబరు 10వ తేదీలోగా శ్రీ పోటుబాని సాంబశివ రావు విశ్వసాహితి, 208 న్యూ బోయిగూడ, సికింద్రాబాద్-500003 అనే చిరునామాకు పంపాలి.

నగర సలహా సంఘం అధ్యక్షునిగా మంత్రి అంజయ్య

హైదరాబాద్, జూలై 19 (సమాచార్)

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ సలహా కమిటీకి అధ్యక్షులుగా కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్యను నియమించి నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

దిగుమతి చేసుకున్న ఎరువుల పంపిణీకి 600పైగా కేంద్రాలు

న్యూఢిల్లీ, జూలై 19

దిగుమతిచేసుకున్న ఎరువుల పంపిణీకి దేశవ్యాప్తంగా600పైగా కేంద్రాలున్నాయి. ప్రస్తుత ఖరీఫ్‌కాలంలో పి ఓ టా గా నికి తక్కువ వ్యవధిలో ఎరువులు అందజేసేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు సహకార సంస్థలు, వ్యవసాయిక పరిశ్రమలు మొదలయిన సంస్థలకు, డీలర్లకుఎరువులను కేటాయించేందుకు అయా రాష్ట్రప్రభుత్వాలకు అధికారం ఇచ్చారు.

ఎరువుల పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిరోధాజలపాటువరపతిపోకర్యం ఉనికి తల్లేరవాణా మొదలైన సౌకర్యాలు కలుగజేస్తోంది. ప్రస్తుతఖరీఫ్‌కాలంలో ఎరువుల ధరలను సవరించే ప్రతిపాదన లేదని కేంద్రం తెలియజేసింది. వ్యవసాయం సిటిపాడుదల మంత్రిత్వ శాఖ-పస్తుతులపై చర్చకు ఆ శాఖమంత్రి శ్రీ సురేంద్రసింగ్ బర్వాలనమాదానమిస్తూ ఎరువుల ధరలను ఎప్పటికప్పుడు సమీక్షించడంజరుగుతుందని హామీఇచ్చారు.

ఎరువుల ధరలుమరింత తగ్గేఅవకాశాలున్నాయని వస్తున్నవార్తలను ఖండించిన పలు సందర్భాలలో మంత్రిత్వశాఖ రాష్ట్రాలను కోరింది. కడచిన రెండేళ్లకాలంలోనే ఎరువులధరలు అనేకసార్లు తగ్గించారు. పాస్ఫేట్‌ఎరువులకు సబ్సిడీహామీ లభిస్తోంది.

వివాహ పరోపరిమితి పెంచడానికి త్వరలో బిల్లు

న్యూఢిల్లీ, జూలై 19

వివాహపరోపరిమితినిపెంచేవిధంగా పార్లమెంటులో ప్రతిపాదించిన బిల్లు ఆమోదం రద్దు కావడంతో పోయింది. అందువల్ల కొనిన గూర్చి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాజ్య సభకు నేడు తెలిపారు.

నిర్బంధంగా రిటైరైన సిబ్బంది మహజర్ల దాఖలుకు గడువు

హైదరాబాద్, జూలై 19

గడువుకుముందు రిటైర్మెంటుకు సంబంధించి అర్జీచేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మహజరులు అందజేయడానికి ప్రభుత్వం గత మార్చిఎప్రిల్‌లో అనుమతించిన సమయం చాల తక్కువగావున్న కారణంగా ఆ అవకాశాన్ని పనిచేస్తూ ఉన్నవారు ఇంతకుముందు స్వచ్ఛందంగాశస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ఈ ఇంక్రిమెంట్లు లేనందువల్ల వెనుక పడిపోయారని వారికి న్యాయం కలుగ చేయాలని శ్రీవి. శ్రీకృష్ణ అన్నారు.

శ్రీ దామోదరరావు కుటుంబ నియంత్రణ పద్ధతి రక్షాకారులకు ఇంక్రిమెంట్లు అయిన వారికి ఇవ్వడం సాధ్యంకాదని, దానికి ప్రోత్సాహకాలు అవసరమని బలవంతం పనికిరాదని ప్రతిపక్ష నాయకులు శ్రీ అయ్యవారెడ్డి అన్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి. వోట్లు రావని కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని తగ్గించారా అని ఆయన అడిగారు, అటువంటి భయం ఏమీ లేదని కుటుంబ నియంత్రణ ప్రచార ప్రభావం ఉన్నదని బాలామందిస్వర్వందంగావచ్చి శస్త్రచికిత్సలు చేయించుకుంటున్నారని మంత్రి తెలిపారు.

కుటుంబ నియంత్రణ పేర డాక్టర్లు చాలా డబ్బు చేసుకుంటున్నారని శ్రీ ఎ.

పుస్తక సాహిత్య పరిషత్ సమావేశం

హైదరాబాద్, జూలై 19

జానపద సాహిత్య పరిషత్ పదవ సమావేశం ఆంధ్ర సాంస్కృత పరిషత్ ప్రాచ్య కళాశాలలో డాక్టర్ కృష్ణకుమారి అధ్యక్షతన మొన్న జరిగింది. శ్రీ ఎల్లోరా ముఖ్య అతిథిగా విచ్చేశారు. జానపదులు పాడుకునే పాటలపైన ఆసక్తి కలిగి తనహృదయాన్ని కదిలించిందని ఆ ప్రేరణతోనే జానపద సాహిత్యంపై కృషి చేశానని శ్రీ ఎల్లోరా అన్నారు. శ్రీమతి కృష్ణకుమారి ప్రసంగించారు. శ్రీ దామోదరరావు తమ పరిశోధనా వ్యాసాన్ని చదివి వినిపించారు. శ్రీ రాజేశం గౌడ్ వందన సమర్పణ చేశారు.

కాలేజి టీచర్ల సంఘం నిర్మల్ శాఖ ఎన్నికలు

నిర్మల్, జూలై 19

తెలంగాణ ప్రభుత్వ కళాశాల టీచర్ల సంఘం. నిర్మల్ శాఖకి శ్రీ డి ఆర్. నరసింహారావు అధ్యక్షులుగా శ్రీ బి. మాణిక్యరావు కార్యదర్శిగా 1977-78 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నిర్బంధ పదవీవిరమణ అవిచ్ఛిన్నంగాకొనసాగింపు

హైదరాబాద్, జూలై 19 (సమాచార్)

ఉద్యోగులను నిర్బంధంగా పదవీ విరమణ చేయించే కార్యక్రమం ఇక ముందు మంచి యథాప్రకారంగా కొనసాగుతూనే ఉంటుందని పనికిరాని ఉద్యోగులను తొలగించే కార్యక్రమాన్ని అదు వెనకలోనాని పరిశీలించి తగిన చర్యలు అమలు జరుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు విధాన సభలో ప్రకటించారు.

నిర్బంధంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల విషయంపై కొనసాగిన చర్చకు ముఖ్య మంత్రి సమాధానం చెబుతూ ఈ పనికాకి అత్యవసర పరిస్థితి ఎలాంటి సంబంధం లేదని, పరిపాలనా యంత్రాంగాన్ని పటిష్ట పరుచుటమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

నిర్బంధంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగులనందరినీ తిరిగి ఉద్యోగాల్లో చేర్చుతోవాలనే విజ్ఞప్తిని ముఖ్యమంత్రి తిరస్కరించారు. పరిస్థితిని అన్యాయం జరిగిన పక్షంలో దాన్ని సరిదిద్దడానికి సిద్ధంగా ఉన్నట్లు ముఖ్య మంత్రి చెప్పారు.

నిర్బంధంగా పదవీ విరమణ చేసిన ఉద్యోగుల వ్యవహారాన్ని పరిశీలించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ బి. పి. ఆర్. పరిటాల కోరారని ఈ కమిటీలో రిజైన్డ్ ఉద్యోగులు చేయించుకున్నట్టి ప్రభుత్వ ఉద్యోగులు కాని వారందరికీ ఉపశమనం కల్గించడానికి ఇప్పుడు ఇవ్వవలసిన అనగా పనిదేశంలో వైద్య చికిత్స అందరికీ ఉచితమేనని మంత్రి వివరించారు. మందులు కొనుక్కొని తెచ్చుకొమ్మంటారని శ్రీ దామోదరరావు అన్నారు.

నిర్బంధ పదవీవిరమణ కార్యక్రమాన్ని రూపొందించాలనిసూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19

నిరక్షరాస్యత నిర్మూలనను 6 నుండి 11 సంవత్సరాల వయస్సు గల పిల్లలనందరినీ ప్రాథమికపాఠశాలలో చేర్పించేందుకు పటిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించాలని జనతాపార్టీసభ్యుడు శ్రీ ఎన్ బైపాల్ రెడ్డి నేడు విధాన సభలో సూచించారు. విద్యాభివృద్ధిపై చర్చను ఆయన ప్రారంభిస్తూ ఉన్నత పాఠశాల విద్యను వృత్తిపరమైన విద్యగా రూపొందించాలని కోరారు.

ప్రయోగాలు కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని. జూనియర్ కళాశాలను పటిష్టపరచాలని శ్రీ బైపాల్ రెడ్డి సూచించారు

రాష్ట్రంలో ఉన్న 273 కాలేజీలలో 52 కాలేజీలు మాత్రమే ప్రభుత్వం క్రింద ఉండటం జనతా పార్టీ అభ్యర్థన్ని కలిగిస్తున్నదని విద్యాశాఖపై పద్దు అంతా ఆమోదిస్తున్న రిజర్వేషన్ ప్రయివేటు కాలేజీలకు అనుమతి ఇవ్వవలసిన అవసరం ఎందుకు కలుగుతున్నదని ఆయన ప్రశ్నించారు. విద్యా రంగంలో ప్రయివేటు సంస్థల ప్రభావమే ఎక్కువగా ఉన్నదని ఆయన అన్నారు.

కేవళ రాష్ట్రంలో మెరిగిన విద్యా విధానం ఉండాలని, ప్రయివేటు విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తూ వాటిపై అధికారంకలిగి ఉండాలని శ్రీ ఎం.నారాయణరెడ్డి (కాంగ్రెస్) కోరారు.

పొగాకు బారినుండి నిర్మించే రైతులకు 1500 సబ్సిడీ

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, జూలై 19

పొగాకు బారినుండి నిర్మించుకోవడానికి రైతులకు 1500 రూపాయలు సబ్సిడీగా ఇస్తున్నామని మూడు ఎకరాల్లో పొగాకు పండించే రైతుకు సబ్సిడీతో సహా 2500 రూపాయల వరకు అందజేయాలని నిర్ణయించినట్లు వ్యవసాయ కార్యక్రమాల సమీక్ష సదస్సుకు అధ్యక్షత వహిస్తూ వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి పార్థసారథి ఇటీవల ఇక్కడ తెలియజేశారు.

కరీంనగర్ జిల్లాలోని నల్లగొండ గ్రామంలో ప్రదర్శనక్షేత్రాన్ని ఏర్పాటుచేసి నట్లు ఆయన తెలిపారు. రైతులు "నారేలు", "మామూలు" పద్ధతులు పాటించే ఇష్టపడుతున్నట్లు పరిశీలనాక్షేత్రాలలో ఏర్పాటు పడిన అనుభవం మేరకు పరిశీలనలు జరిగినవని ఆయన అన్నారు.

అచ్చంపేటలో లక్షా 12వేల ఖరీఫ్ రుణాలు

(ఆంధ్రభూమి విలేకరి)

అచ్చంపేట, జూలై 19

ఖరీఫ్‌పంట రుణాలక్రింద అచ్చంపేట బహుళార్థక సహకార సంఘానికి చెందిన 40 మంది సభ్యులకు లక్షా 12 వేల రూపాయల మేర రుణాలను చెక్కుల రూపంలో ఇటీవల అచ్చంపేట స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ ఎ. లక్ష్మీనరసయ్య అందజేశారు. బ్యాంకు రుణాలను సకాలంలో తిరిగి చెల్లించిన ఏ సభ్యులకు తిరిగి రుణాలను మంజూరు చేయడానికి బ్యాంకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని శ్రీ లక్ష్మీనరసయ్య అన్నారు. శ్రీ జగదీశ్వరరెడ్డి శ్రీ లజపతిరావు ప్రసంగించారు.

కరీంనగరలో దోమల బెడద

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, జూలై 19

కరీంనగర్ పట్టణంలో దోమల బెడద విపరీతమైంది. ముఖ్యంగా పాతబజార్, జ్యోతినగర్, లోయవాడ ప్రాంతాలలో ప్రజలకుమరిచిపోయినట్టుగా, పనులు సరిగా లేనందున దోమల బెడద అధికమవుతున్నట్లు తెలుస్తున్నది. మున్సిపాలిటీవారు మురికి కాల్వలను శుభ్రం చేయాలనీ కనీసం సంవత్సరానికొకసారైనా డి డి టి. పట్టించనందున ఈ దోమల బెడద ఎక్కువై ఉధృతంగా మలేరియా వస్తున్నది

తొందరగా పట్టుకు గురికాని దోమల బెడదను నివారించాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

ఉత్తమ సమితిటీచర్ల సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

పిఠాపురం, జూలై 19

నల్లగొండ జిల్లా అలేరు సమితిలో ప్రాథమికోపాధ్యాయులకు సరెండర్ లీవు బాకాలం నుండి మంజూరు చేయడం లేదని. టి. డి. ఎ. బిల్లులు, పెన్షనింగ్ బకాయిల బిల్లులు మొదలైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయులసంఘం కన్వీనర్ శ్రీ విశ్వనాథం ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల కో అర్ కమిటీ సమావేశాలు ఏర్పాటుచేయ... విజ్ఞప్తి చేశారు.

గజ్వేలు సమితిలో పరిశ్రమలపై తాటాకు తెగులు

గజ్వేలు, జూలై 19

మెదక్ జిల్లా, గజ్వేల్ ఎంపిక సమితిలోని 20 గ్రామాలలో తాటాకు పరిశ్రమ అనేక పరిశ్రమలపై తాటాకు తెగులు విస్తృతంగా వ్యాపించి దాదాపు 500 ఎకరాలకు నష్టం కలిగింది. ఇట్టి తెగులు సమితిలోని ఇతర గ్రామాలకు వ్యాపించే ప్రమాదం ఉన్నది.

రైతులు తక్షణమే తమ గ్రామాభివృద్ధి అధికారి లేదా సమితి వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి తగిన సలహాను పొంది పైరులను రక్షించుకోవాలని నివారించుకోవలసినదిగా గజ్వేలు సమితి వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ పర్యాండితెలియజేస్తున్నారు.

సిద్దిపేటలో పాలపొడి కొరత

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్దిపేట, జూలై 19

సిద్దిపేట పట్టణంలో కొరోనాలుగా పసి పిల్లలకు అవసరమైన పాల పొడి దొరుకుట లభించక పోవడం వల్ల ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు. అమూల్ స్కిమ్డ్ 10-10 రేటుగల దీన్ను డిపోలు ద్వారా 30 రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు.

ప్రభుత్వం వెంటనే తగినచర్యలు తీసుకొని పంపిణీలు చేయుట వాటిపిడిత్వాలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉత్తమ పంచాయతీ పల్లధాపూర్ ఎంపిక

అచ్చంపేట, జూలై 19

1976-77 సంవత్సరానికి మాదిరి మాదిరి పన్నులు వసూలు చేసిన పల్లధాపూర్ పంచాయతీని మహబూబ్‌నగర్ జిల్లా ఉత్తమ పంచాయతీగా ఎంపిక చేశారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు పటిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించాలనిసూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 19

నిరక్షరాస్యత నిర్మూలనను 6 నుండి 11 సంవత్సరాల వయస్సు గల పిల్లలనందరినీ ప్రాథమికపాఠశాలలో చేర్పించేందుకు పటిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించాలని జనతాపార్టీసభ్యుడు శ్రీ ఎన్ బైపాల్ రెడ్డి నేడు విధాన సభలో సూచించారు. విద్యాభివృద్ధిపై చర్చను ఆయన ప్రారంభిస్తూ ఉన్నత పాఠశాల విద్యను వృత్తిపరమైన విద్యగా రూపొందించాలని కోరారు.

ప్రయోగాలు కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని. జూనియర్ కళాశాలను పటిష్టపరచాలని శ్రీ బైపాల్ రెడ్డి సూచించారు

రాష్ట్రంలో ఉన్న 273 కాలేజీలలో 52 కాలేజీలు మాత్రమే ప్రభుత్వం క్రింద ఉండటం జనతా పార్టీ ఆందోళనను కలిగిస్తున్నదని విద్యాశాఖపై పద్దు అంతా ఆమోదిస్తున్న రిజర్వేషన్ ప్రయివేటు కాలేజీలకు అనుమతి ఇవ్వవలసిన అవసరం ఎందుకు కలుగుతున్నదని ఆయన ప్రశ్నించారు. విద్యా రంగంలో ప్రయివేటు సంస్థల ప్రభావమే ఎక్కువగా ఉన్నదని ఆయన అన్నారు.

కేవళ రాష్ట్రంలో మెరిగిన విద్యా విధానం ఉండాలని, ప్రయివేటు విద్యా సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తూ వాటిపై అధికారంకలిగి ఉండాలని శ్రీ ఎం.నారాయణరెడ్డి (కాంగ్రెస్) కోరారు.

పొగాకు బారినుండి నిర్మించే రైతులకు 1500 సబ్సిడీ

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, జూలై 19

పొగాకు బారినుండి నిర్మించుకోవడానికి రైతులకు 1500 రూపాయలు సబ్సిడీగా ఇస్తున్నామని మూడు ఎకరాల్లో పొగాకు పండించే రైతుకు సబ్సిడీతో సహా 2500 రూపాయల వరకు అందజేయాలని నిర్ణయించినట్లు వ్యవసాయ కార్యక్రమాల సమీక్ష సదస్సుకు అధ్యక్షత వహిస్తూ వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి పార్థసారథి ఇటీవల ఇక్కడ తెలియజేశారు.

కరీంనగర్ జిల్లాలోని నల్లగొండ గ్రామంలో ప్రదర్శనక్షేత్రాన్ని ఏర్పాటుచేసి నట్లు ఆయన తెలిపారు. రైతులు "నారేలు", "మామూలు" పద్ధతులు పాటించే ఇష్టపడుతున్నట్లు పరిశీలనాక్షేత్రాలలో ఏర్పాటు పడిన అనుభవం మేరకు పరిశీలనలు జరిగినవని ఆయన అన్నారు.

ఉత్తమ సమితిటీచర్ల సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

పిఠాపురం, జూలై 19

నల్లగొండ జిల్లా అలేరు సమితిలో ప్రాథమికోపాధ్యాయులకు సరెండర్ లీవు బాకాలం నుండి మంజూరు చే

పంచాంగం

శ్రీ శ్రీ శ్రీ వాంప్రమాన సింగరామ సంవత్సర ఆధిక శ్రావణ శుక్ల దశమి తా॥ 20-7-77 బుధం. 4-28 నిండ వరకు. తదుపరి పంచమి షష్ఠి. రాత్రి గం. 12-52 నిండ వరకు. అశ్వినీ నక్షత్రం ఉదయం గం. 8-30 నిండ మండి గం. 10-00 నిండ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ వ్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ శుభము కాదు.

మధ్యాహ్న పాయంసమయములు క్రీడారంగ సంబంధ విషయములకూ బహిరంగ జీవితములకూ శుభము కాదు.

వ్యాపార రంగం:- నెండి బంగారములు స్టాకులు. షేర్లు దర తగ్గును. నూనెలు నూనెగింజలు, వ్రత్తి, జనసమార యదాతథముగా నుండును.

ఆంధ్రభూమి

బుధవారం, జూలై 20, 1977

కోటిమంది బిక్షుకులు

సమస్త రంగాలలోనూ అభివృద్ధి కనపడుతున్నప్పుడు, మన దేశం పురోగమించడం లేదని ఎవరనగలరు? ధరలు దినదినాభివృద్ధి కాక క్షణక్షణాభివృద్ధి చెందుతున్నాయి. పేదరికం తామరతంపరగా పెరుగుతున్నది. నేరాల సంఖ్య పెరుగుతున్నది. అభరికి బిచ్చగాళ్ళ సంఖ్య కూడా బ్రహ్మాండంగా పెరుగుతున్నట్లు తాజావార్త. ఇవాళ దేశం మొత్తం మీద కోటి నుండికిపైగా యాచకులూ, దేశ ద్రిమ్మరులూఉన్నట్లు అధికారికంగా ధృవపడింది. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ ప్రకాశ్ చంద్ర చుందుర్ గారు మొన్న లోక్ సభలో ఒక నక్షత్ర ప్రశ్నకు సమాధానమిస్తూ యాచకుల సంఖ్య తెలిపారు. దేశ జనాభా దాదాపు 68 కోట్లు చేరుతుంది. యాచకుల సంఖ్య ఒక కోటి దాటింది. అనగా ప్రతి 60 మందిలోనూ ఒకడు బిక్షుకుడన్నమాట. ఘరానా బిచ్చగాళ్ళనూ, యాచకుల్నీ ఇందులో చేర్చలేదు. అలాంటి వాళ్ళ వివరాలు సేకరించడం సాధ్యంకాదు. కాబట్టి బాహాటంగా బిక్షాటన చేసే వాళ్ళ సంఖ్యనే మంత్రిగారు ప్రకటించారు. బహుశా ఈ విషయంలో ప్రపంచ దేశాలన్నిటిలోనూ మనదే అగ్రతాంబూలం కావచ్చును. దేశంలో జనాభా ఏటేటా ఒకకోటి పెరుగుతున్నదని ప్రభుత్వమే అంటున్నది. జనసంఖ్యతోపాటు యాచకుల సంఖ్య కూడా పెరగడం సహజం, అనివార్యం. ఇలా రాష్ట్రాలలో బిక్షాటనాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేశాయని కేంద్ర విద్యామంత్రి అన్నారు. మన రాష్ట్రంలో కూడా అలాంటి చట్టం ఉంది. అది అమలు జరుగుతున్నదా లేదా అనే ప్రశ్న ఎవరూ అడుక్కోడు. సరియైన సమాధానం ప్రభుత్వం చెప్పలేదు. మంత్రాలతో చింతకాయల్ని రాల్చగలవచ్చునేమోకాని, చట్టాలతో బిక్షాటన నిర్మూలించడం అసాధ్యం. కూడులేని గూడులేని నిర్భాగ్యులు అడుక్కోకి మరేమి చేస్తారు? పైగా అనూచానంగా మన దేశంలో బిక్షాటనకు ఒక ప్రత్యేక గౌరవం ఉంది. త్రిమూర్తులలో ఒకడైన శంకరుడు ఆది భిక్షువు. అసగా భిక్షుకుడు దైవ స్వరూపుడన్నమాట. సాధువులకూ, సన్యాసులకూ, ఫకీర్లకూ మొదటి నుండి మనదేశంలో ప్రత్యేక స్థానమిచ్చారు. కొన్ని కులాల వారికి కేవలం బిక్షాటనమే వృత్తి. దాన్ని వారు తమ జన్మహక్కుగా నెరవేర్చివస్తారు. వేదనారాయణం పేరిట ఏవేవో పల్లెల్లో గడప గడప దగ్గిరా బిచ్చమెత్తే బ్రాహ్మణుల నుండి రాత్రివేళల ప్రతి గడప దగ్గిరా "అమ్మా మాదాకబళింతల్లీ!" అని అరిచే వికలాంగుల వరకూ ఎన్నో రకాల బిచ్చగాళ్ళున్నారు. దివారాత్రాల విభేదం లేకండా బస్ స్టాపుల దగ్గిరా, కాఫీ హోటళ్ళ ఎదురుగా, రైల్వేస్టేషన్‌లలోనూ, ఆలయాలకి రైలు బళ్లలోనూ బిచ్చగాళ్ళు మనకు తారసిల్లుతూనే ఉంటారు. వికలాంగుల సంగతి వదిలేద్దాము. వాళ్ళ సంరక్షణ సంగతి సంఘమూ, ప్రభుత్వమూ వదిలేశాయి కనక, వాళ్ళకు బిచ్చమెత్తడంతప్ప మరోగతి లేదు. కండపుష్టి, దేహ దారుఢ్యం చక్కగా ఉన్నవాళ్ళు కూడా బిక్షాటనతోనే కాలక్షేపం చేస్తారు. "ఇలా అడుక్కునే బదులు ఏదైనా పని చేసుకోరాదా?" అని ప్రశ్నిస్తే వాళ్ళు చికాకుపడతారు, కసురుకుంటారు. మాట వరసకు మనం వాళ్ళకు అలాంటి సలహానిస్తాము కాని, నిజంగా పనిచేయదలుచుకున్నా, వాళ్ళకుఅవకాశంలేదు. లక్షలాది విద్యావంతులకే ఈ దేశంలో పని దొరకనప్పుడు, ఏ పని చేత కాని అట్టడుగు నిరక్షరాస్యులకు ఉపాధి ఎక్కడ లభిస్తుంది? వాళ్ళలో చాలా మంది కేవలం సోమరిపోతులనీ, కష్టించి పనిచేయడంకంటే యాచనతో బతికడమే వాళ్ళ కలవాటయిందనీ ఒక వాదనఉంది. అదిచాలా వరకూ నిజమే. ఐతే వాళ్ళను శ్రమజీవులుగా మార్చడం ఎలాగ? ఆపకారాన్ని ఎవరు చేపట్టాలి? మూల సమస్యను పరిష్కరించకండా బిచ్చమెత్తడాన్ని నిషేధిస్తూ శాసనం చేస్తే సరిపోతుందా?

బిక్షాటనం నిర్మూలన విషయంలో ఇంతవరకూ ఏ ప్రభుత్వమూ శ్రద్ధ వహించలేదు. ఏదో లాంఛనప్రాయంగా బిచ్చగాళ్ళకు, వికలాంగులకు, కుష్ఠురోగులకు కొన్ని శరణాలయాలు ఏర్పాటుచేశారు. వాటి వల్ల ప్రయోజనం శూన్యం. మూలరోగానికి చికిత్స చెయ్యాలి కాని, రోగలక్షణాలకు తాత్కాలికంగా మందువేస్తే చాలదు. 60 కోట్ల జనాభా ఉన్న దేశంలో ఒక కోటి మంది బిచ్చగాళ్ళున్నారంటే మొత్తం జాతికే అది సిగ్గుచేటు కాదా? జాతికి సామాజిక చైతన్యం పూర్తిగా హరించిందనడానికి ఇంతకంటె నిదర్శనం ఉండబోదు. నిజానికి భయంకరమైన సమస్య. ప్రతి మనిషీ కష్టించి పనిచేసి ఆత్మ గౌరవంతో జీవించే పరిస్థితుల్ని ప్రభుత్వమూ, సమాజమూ కలిసి సాధించాలి కాని నిరర్థక చట్టాలు చేసి ప్రయోజనంలేదు. బిచ్చగాళ్ళ బెడద మనకు అలవాటయింది కనక అంతగా పట్టించుకోము. విదేశాలనుండి వచ్చే యాత్రికులు మన దేశంలో అడుగుపెట్టగానే మొట్ట మొదట వాళ్ళు ఎదుర్కొనేది బిచ్చగాళ్ళ సమస్య. అడుగు కదిపితే చాలు, వాళ్ళను బిచ్చగాళ్లు చుట్టుముడతారు. టూరిస్టు కేంద్రాలలోనూ, పుణ్యక్షేత్రాలలోనూ, అన్ని మతాల ప్రార్థనా మందిరాల దగ్గిరా బిచ్చగాళ్ళ గుంపులు చూసి విదేశీయులు మొదట ఆశ్చర్య పడతారు. ఆ తరవాత చికాకు పడతారు. పర్యటన ముగించుకొని తమ దేశం చేరుకొన్నాక భారతదేశంలో బిచ్చగాళ్ళ గురించి విపులంగా ప్రచారం చేస్తారు. వ్యాసాలు వ్రాస్తారు. బిచ్చగాళ్లే విషయంలో మాత్రం మన దేశం జగద్విఖ్యాతి సంపాదించినది. భిక్షుకులు విదేశీయాత్రికుల కంటపడకండా ప్రభుత్వం అప్పుడప్పుడు చర్యతీసుకుంటుంది. బిచ్చగాళ్ళు విదేశీయుల కంటపడకండా దాచేస్తే సరిపోతుందా? దేశదారిద్ర్యం ఇతరుల కంటపడకండా ముసుగు వేసేసినంతమాత్రానవిదేశీయులకుమనదారిద్ర్యంసంగతి తెలియకండా పోతుందా? ఇది ఒక రకమైన ఆత్మవంచన. కొంతవరకూ పరవంచన కూడా. ఇలాంటి చిట్కా ప్రయోగాలే తప్ప మూల సమస్యను పరిష్కరించాలనే పట్టుదల పాలకులకు ఏకోశానా లేదు. 30 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం మనం సాధించిన ప్రగతి ఇదీ పంచవర్ష ప్రణాళికల పేరిట నేడు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఏనా దారిద్ర్యం పెరుగుతూనే ఉంది. పెచ్చించిన కుబేర సంపద అంతా ఎక్కడికు పోయినట్లు? సంపన్నులు మహా సంపన్నులైనారు. దరిద్రులు కటిక దరిద్రులైనారు. అనగా అధికంగా ఉత్పత్తిఅయిన సంపదను సంపన్న వర్గాలవారే స్వాహా చేశారన్నమాట.

పేదరికమనేది దుర్భరమైన రుగ్మత. అది మన దేశాన్ని పట్టి పల్లార్చుతున్నది. ఐతే దానికి చికిత్స లేకపోలేదు. ప్రకృతి వనరుల రీత్యా చూస్తే మనది మహా సంపన్న దేశం. వాటిని సద్వినియోగం చేసుకొని పేదరికాన్ని నిర్మూలించడంలో జాతికి పెద్దరికం వహిస్తున్నవారు విఫలమవుతున్నారు. సాంకేతిక పరిజ్ఞానానికీ, నైపుణ్యానికీ లోటులేదు. పారిశ్రామిక రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించాము. అంగడిలో అన్నీ ఉన్నాయి కాని అల్లుడి నోట్లో శని అన్న సామెతగా వ్యవహారం తయారయింది. జాతి శీలంలోనే పెద్ద లోపం ఏదో ఉంది. లేకపోతే ఇలా జరగదు. పాలకులు మారినంత మాత్రాన చాలదు. సాంఘిక ప్రేరణలలోనే విప్లవాత్మకమైన మార్పు రావాలి. మన పారిశ్రామిక ఆదుజమానులకూ, వాణిజ్య వర్గాలకూ, రాజకీయ పార్టీలకూ సాంఘిక చైతన్యం పూర్తిగా మృగ్యమైంది. కనకనే, ఉత్పత్తి ఎంత పెరిగినా సాంఘిక న్యాయం చేకూరడంలేదు. దేశంలో కోటి మంది బిచ్చగాళ్ళున్నారని లోక్‌సభలో మంత్రి ప్రకటిస్తే సభ్యులు అదొక నిర్జీవ గణాంక వివరంగా తీసుకున్నారు. జాతి హృదయం కొడిగట్టి పోయిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? మన మానసిక జడత్వానికి ఇంతకంటే నీయిరాయి ఏముంటుంది? సంపన్న దేశాల నుండి భారీగా రుణాలు అడిగి తెచ్చుకుంటున్నాము, ఎప్పుడైనావాళ్లురుణాలుతగ్గిస్తేఆగ్రహిస్తున్నాము, పాలపొడి, గోధుమరవ్వదానమిస్తే వర్రీగహిస్తున్నాము, వీళ్లైతే వాటిని బ్లాక్ మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాము. ఇవన్నీ చేస్తూ సంపన్న పశ్చిమ రాజ్యాల వారిని అహరహమూ నోరారా తిడుతున్నాము. ఆ మధ్య వైనాలో ఘోరాతి ఘోరమైన భూకంపం వచ్చి మాటల కందనంత ఆస్తి నష్టం, ప్రాణనష్టం కలిగినా, విదేశాల నుండి ఒక్కపైసా సహాయం తమకక్కరలేదని చైనా పాలకులు ప్రకటించారు. కేవలం స్వశక్తిపై ఆధారపడి మహావిపత్తును ఎదుర్కొన్నారు. ఇక్కడ మన దేశంలో ఏదైనా ఒక కోస్తాలో తుఫాను వచ్చినాచాలును, ప్రపంచం నలుమూలలనుండి సహాయాన్ని అర్థిస్తాము. మన జాతీయ శీలం అలాంటిది. అందువల్లనే దేశంలో కోటి మంది బిచ్చగాళ్ళున్నారని మంత్రిగారు నిర్లిప్తంగా సెలవిచ్చారు. శాసనాల ద్వారా బిక్షాటన నిషేధించడం ఒక్కటే ప్రభుత్వాలకు తెలుసును. బిచ్చమెత్తుకొనే దుర్గతి ఎవరికీ లేకండా చేసే నవసమాజాన్ని నిర్మించడం మాత్రం తెలియదు. అంచేత జనాభా పెరుగుదలతో పాటు భిక్షుకుల సంఖ్య కూడా పెరుగుతుంది. ప్రణాళికలు అమలు జరిగిన కొలదీ పేదరికం విస్తరిల్లుతూనే ఉంటుంది. ఇదే మన ప్రత్యేకత. ఇదే మన విశిష్టత.

దినఫలం

బుధవారం, జూలై 20

మేషం:- కొన్ని వ్యవహారాలు మొండిగా ముందుకు సాగకుండా ఉంటాయి. ఎంత శ్రమపడినా సత్వర ఫలితం లభించకపోవడం చికాకు కలిగిస్తుంది

వృషభం:- ఉద్యోగాలలో ఉన్నవారు పై అధికారుల మెప్పును పొందడానికై కష్టించి పనిచేయవలసి యుంటుంది. ఆర్థిక పరిస్థితి సామాన్యం.

మిథునం:- మిత్రుల సహాయంతో కొన్ని పనులు నెరవేర్చుకొన గల్గుతారు. ముఖ్యావసరాలకు దాచిసంచి డబ్బు మాత్రం చేతికి అందుతుంది.

కర్కాటకం:- బంధు మిత్రులలో కొన్ని ముఖ్య విషయాలపై భేదాభిప్రాయాలు రాగల సూచనలున్నాయి. డబ్బుకొరతకూడా ఉంటుంది.

సింహం:- పనుల భారం పెరగడంవల్ల అలసట హెచ్చుతుంది. ముఖ్యావసరాలకు కావలసిన డబ్బు ఏదోరీతిగా చేతికి అందుతుంది.

కన్య:- మీ కుటుంబ పరిస్థితులు మీకు మనశ్శాంతిని అందజేసేవిగానే ఉంటాయి. కాని పనులలో తడి పెరగడం చికాకు కలిగిస్తుంది

తుల:- ఎవరి అటంకాలు ఎదురైనా మీరు దీక్షతో కృషిచేసి పనులు చక్కబెట్టుకొనగల్గుతారు. ఆర్థిక పరిస్థితి బాగానే ఉంటుంది.

వృశ్చికం:- పాశ్చాత్య కారణంగాలో మీ ప్రతిభకు రాణింపు లభిస్తుంది. విందులు వినోదాలకై డబ్బు హెచ్చుగా ఖర్చు చేయవలసి యుంటుంది.

ధనుస్సు:- సాధ్యమైనంత వరకు అనవసరమైన పనులు చక్కబెట్టి విశ్రాంతి తీసుకొనడం మంచిది. ఖర్చులు హెచ్చుగానే ఉంటాయి.

మకరం:- మిమ్మల్ని గురించి ఇతరులు చేసిన విమర్శలు మీకు కొంత ఆందోళన కలిగిస్తాయి. పనుల ఒత్తిడివల్ల విశ్రాంతిలేకుండుతుంది.

కుంభం:- ఉద్యోగ పరిస్థితులు మీకు ఉత్సాహాన్ని కలిగించేవిగానే ఉంటాయి. మిత్రులకోసం హెచ్చుగా డబ్బు ఖర్చుచేస్తారు.

మీనం:- కష్టించి పనిచేసే అధికారుల మెప్పును పొందగల్గుతారు. కొన్ని వ్యవహారాలు ఆర్థికలాభాన్ని కలుగజేస్తాయి.

—ప్రొఫెసర్ మూర్తి.

రాజకీయ పర్యావలోకనం

భారత-సోవియెట్ ఆర్థిక సంబంధాల సమీక్ష

కేవలం రాజకీయ స్వాతంత్ర్యం లభించగానేసరిపోదు. అభివృద్ధిరంగంలో వైశ్వ దశలో ఉన్న వర్ధమాన దేశాలకు విదేశ సహాయం ముఖ్యంగా అవసరమై ఉంటుంది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం మహాశక్తి వంతమైన, సంపన్నమైన, రాజ్యంగా తలఎత్తిన అమెరికా వర్ధమాన దేశాలకు చేసే ఆర్థిక సహాయానికి రాజకీయాలతో ముడిపెట్టింది. తమ దేశంలో అపారంగా ఉత్పత్తియై, నిరుపయోగంగా ఉండి పోయిన ధాన్యరాసులను యి దేశాలకు విక్రయించి వాటికి అరుదుగా లభించే విదేశమారక ద్రవ్యాన్ని రాబట్టుకుంది. ఇతర సంపన్న దేశాలు కూడా అమెరికా అడుగు జాడలనే అనుసరించి తమకు లాభ సాటిగా ఉంటే రీతిలోనే యీ దేశాలతో వాణిజ్య సంబంధాలు పెట్టుకొన్నాయి. కాని సోవియెట్ యూనియన్ వీటికి భిన్నమైన రీతిలో సహాయం అందజేస్తుంది. వాటికి అవసరమైన విదేశ మారక ద్రవ్యం తోడికి పోకుండా కానంద జేసిన సహాయానికి రావలసిన డబ్బును ఆయాదేశాలలో ఉత్పత్తి అయిన పదార్థాలనుండి రాబట్టుకుంటుంది. దీనిలో రాజకీయ ప్రస్తావన ఉండదు. ఈ వ్యవహారమంతా పరస్పర సహకార పద్ధతిలో నడుస్తుంది సోవియట్ దేశాలు చేసే సహాయం పరస్పర సమానత్వం స్వతంత్ర ఆర్థిక విధానం, ఇరుదేశాల సార్వభౌమాధికారం పట్ల గౌరవ, స్వేచ్ఛా రాజకీయాల ప్రాతిపదిక పై నుండబడుతుంది. సోవియెట్ దేశంలో మనకున్న సంబంధాలు యీ ప్రాతిపదికపైనే పటిష్ఠంగా బద్ధాయి.

